


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 03, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# సమస్యల వలయంలో క్రాంతి నగర్



2 లో..

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** - మండలపరిధిలోని గట్టుమల్ల గ్రామపంచాయతీ లోని క్రాంతి నగర్ గ్రామం సమస్యలకు నిలయంగా మారింది. కొన్ని సంవత్సరాల క్రితం చత్తీస్గడ్ నుంచి 40 కుటుంబాలు 200కి పైగా జనాభా వలస వచ్చి ఇక్కడ ఉంటున్న వారికి కనీస వసతులు కల్పించడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయి. క్రాంతి నగర్ గ్రామంలో గత పది రోజుల నుంచి మంచినీటి సౌకర్యం లేక తీవ్రమైన అవస్థలు పడుతున్నారు.గుట్టల మధ్యలో ఆదివాసి గిరిజనులు స్వచ్ఛందంగా తోడుకున్న బావి లో అధికారులు సోలార్ ప్యానల్ ను ఏర్పరిచారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందాలి

-గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకే ఆశ్రమ, గురుకుల కళాశాలలు
- ఐటిడిఏ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన పిఓ...
- విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్య బోధించాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్...



2 లో..

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను కలిసిన తహసిల్దార్ ముజాహిద్..



2 లో..

# ప్రజాపాలన

## గ్రామసభల్లో వచ్చే ప్రతి దరఖాస్తు స్వీకరించాలి

- ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో నమోదు చేస్తూ భద్రపరచాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

## ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



## ప్రజా పాలన గ్రామసభలలో అధికసంఖ్యలో దరఖాస్తుల స్వీకరణ

-పర్యవేక్షించిన ఎమ్మెల్యే జారే..



2 లో..



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందాలి



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ఆశ్రమ పాఠశాలలు గురుకులాల కాలేజీలు గిరిజనులకు సంక్షేమ పథకాలు వేరే పేరు అందేలాగా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలి ఆదివాసి గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు, గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ మనం వారి సంక్షేమానికి కట్టుబడి ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి వారి మన్ననలు పొందినప్పుడే వారి జీవితానికి మార్గదర్శకులుగా అవుతామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, పి ఓ మాట్లాడారు.. మారు మూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల గిరిజనుల సంక్షేమం కొరకు ఐటిడిఏలు, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలు నెలకొల్పడం జరిగిందని, వారి సంక్షేమం కొరకు పనిచేస్తున్న మనం వారికి చెందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయాలని, అలాగే గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు పని చేస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించేలా చూసి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించేలాగా విద్యార్థులకు విద్య అందించాలని, గత సంవత్సరం చేసిన అభివృద్ధి పనులు ఈ సంవత్సరం ఒక లక్ష్యంగా పెట్టుకొని ప్రతి నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందేలాగా పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి తప్పనిసరిగా అందే విధంగా ప్రతి యూనిట్ అధికారులు శాఖలకు సంబంధించిన అభివృద్ధి ఫలాలు తప్పనిసరిగా గిరిజనుల చెంతకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గిరిజనులు వారి పనుల నిమిత్తం ఐటిడిఏ కార్యాలయానికి వచ్చినప్పుడు ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వారిని పలకరించి వారికి కావలసిన పనులు చేసిపెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏసీఎంవో రమణయ్య, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, టిఆర్‌సిఓ (గురుకులం) టి.వెంకటేశ్వరరాజు, ఏటీడీవోలు, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల్లో వచ్చే ప్రతి దరఖాస్తు స్వీకరించాలి

పంచాయతి, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల ఇచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు రిజిష్టర్ లో నమోదులు చేస్తూ జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎదురయ్యే సమస్యలను సిబ్బంది నివృత్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి దరఖాస్తులో ఇచ్చిన అన్ని కాలాలు పూర్తి చేయాలని చెప్పారు. దరఖాస్తులోలు ఖాళీలు ఉంటే ఆయా లబ్ధిదారులను వివరాలు అడిగి సమగ్ర సమాచారం నమోదు చేయాలని చెప్పారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల గ్రామసభల్లో ప్రజలు ఇచ్చే దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 4వ రోజు 75 గ్రామ పంచాయతీల్లోను, 3 మున్సిపల్ వార్డులలో కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. 52962 గృహాల లబ్ధిదారుల నుండి 51484 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా హెల్ప్ డెస్క్ లు, ప్రభుత్వ సిబ్బంది ద్వారా తగు సలహాలు, సూచనలతో పాటు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పాటు ప్రజలు ఇచ్చే ఇతరత్రా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రతి –రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. 5వ రోజున అనగా 3వ తేదీన యధావిధిగా నిర్దేశించిన షెడ్యూల్ జరుగుతాయని చెప్పారు. 5వ రోజు 26 మున్సిపాలిటీలతో పాటు 46 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరుగుతాయని చెప్పారు. ఆయా వార్డులు, పంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తులు ప్రతి ఇంటికి ఉచితంగా అందించినట్లు చెప్పారు.

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను కలిసిన తహసిల్దార్ ముజాహిద్..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, మరియు చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావును స్థానిక తహసిల్దార్, మండల మెజిస్ట్రేట్ మొహమ్మద్ ముజాహిద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో కలసిన తహసిల్దార్ ముజాహిద్ ఆయనతో కాసేపు ముచ్చటించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంపై మంత్రి తుమ్మల తహసీల్దార్‌ను ఆరా తీశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా పారదర్శకంగా వ్యవహరించాలని తాసిల్దార్ ముజాహిద్‌కు సూచించారు.



## ప్రజా పాలన గ్రామసభలలో అధికసంఖ్యలో దరఖాస్తుల స్వీకరణ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను మంజూరు చేసే నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభలు కార్యక్రమం మండల పరిధిలోని దమ్మపేట, మందలపల్లి, తొట్టి పంపు, పట్వారి గూడెం మల్కారం గ్రామాలలో మంగళవారం అధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా పలు సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పలు సంక్షేమ దరఖాస్తులను చేసుకున్నారు ఈ క్రమంలోనే అధికారులు సూచించినట్లుగానే ఉదయం ఎనిమిది గంటలకే దరఖాస్తులను చేసుకోవడానికి ప్రజలు బారులు తీరారు. మండల కేంద్రంలో దరఖాస్తు దారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు 8 సెంటర్లను ఏర్పాటు చేయగా దరఖాస్తుదారులతో సెంటర్లన్నీ కిక్కిరిసిపోయాయి. ఈ దిశలోనే దరఖాస్తులు చేసుకోవటానికి ఏర్పాటు చేసిన సెంటర్లకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ విచ్చేసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధిత అధికారులు వెంటనే రసీదులు చెల్లించారు. మండల కేంద్రంలో 2,300 దరఖాస్తులు రాగా మందలపల్లి 1036, మల్కారం 602, తొట్టి పంపు 406, పట్వారి గూడెం 630, దరఖాస్తులు స్వీకరణ జరిగింది ఈనెల ఆరో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని మండల అభివృద్ధి అధికారి ఆర్ సి హెచ్ నాగేశ్వరరావు తెలిపారు.

## గ్యారెంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం అమల చేస్తున్న గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి లక్ష్మీ రమాకాంత్ సూచించారు. మండలంలోని అన్నపురెడ్డిపల్లి, పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలను జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలు పక్కాగా అమలు చేసేందుకు లబ్ధిదారుల వివరాలను గ్రామసభల ద్వారా దరఖాస్తుల రూపంలో స్వీకరించి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని, దరఖాస్తులను జనవరి 6వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. అన్నపురెడ్డిపల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పాల్వంచ డిప్యూటీ కలెక్టర్– అశ్వరావుపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి కే మాధవి, ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారి– మండల ప్రత్యేక అధికారి దాసరి అనసూర్య సందర్శించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత సాధించుకోవచ్చని. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన టీం లీడర్ తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో డి అన్నపూర్ణ, మండల పంచాయతీరాజ్ అధికారి సబ్నా, మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, మండల విద్యుత్ శాఖ అధికారి సాయి తరుణ్, ఏపీఎం రాంభద్రయ్య, అంగన్వాడీ సూపర్వైజర్లు గంగాజలం, అరుణ, వివిధ శాఖల అధికారులు– సిబ్బంది, సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో క్రాంతి నగర్

ఇది ఎండ ఉన్న సమయంలోనే పనిచేస్తుందని వాతావరణం సరిగా లేని సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో ఈ బావిలో కుక్కలు, పందికొక్కులు పడి చనిపోయి నీరు మురుగు వాసన వచ్చిన కానీ గత్యంతరం లేక వాటిని వినియోగించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.ఆ గ్రామంలో ఒక బోరింగ్ ఉన్న రిపేరు కారణంగా నిరుపయోగంగా పడి ఉంది దానిని పట్టించుకునే నాధుడు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త ప్రభుత్వం లో అయినా అధికారులు స్పందించి వీరి సమస్యలను తీర్చాల్సిందిగా కోరుకుంటున్నారుగ్రామంలో కొత్తగా ఓటు హక్కు కల్పించుకోవడానికి 20 నుంచి 30 మంది 18 సంవత్సరాలు నిండిన యువకులు ఉన్నప్పటికీ ఓటు నమోదు చేయడానికి ఎక్కడి వెళ్లాలో తెలియక మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోలేకపోయామని తెలిపారు ఇప్పుడైనా ఎవరైనా అధికారులు వచ్చి తమ ఓటును నమోదు చేయాలని అధికారులను కోరుకుంటున్నారు.



# ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**– ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లక్ష్యం**





పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)– మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ గ్రామ సభను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల హామీలు ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఈ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలు ఈనెల 6వ తారీఖు వరకు ఉంటాయని, అధికారుల నేరుగా ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తు స్వీకరిస్తారని చెప్పారు.. ఈ ప్రజా పాలన గ్రామసభ లో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరు వృద్ధాప్య పింఛన్లు,గ్యాస్, రేషన్ కార్డులు,పోడు భూమి పట్టాలు గురించి ప్రతి ఒక్క సమస్యను ఈ ప్రజా పాలనలో పెట్టండన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో వారిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఎం లేదు అని ఆయన అన్నారు. మీకు ఏ కష్టం వచ్చిన మణుగూరు లో ప్రజాభవన్ మీకు అందుబాటులో ఉంటుందని మీకు ఏ పని కావాలన్నా ఎవ్వరికి కూడా రూపాయి ఇవ్వొద్దని అలా ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అలాంటి వారిని కనీసం ప్రజాభవన్ గేటు కూడా తాకనివ్వను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు, పర్యావరణ ప్రేమికులు ,ప్రముఖ సంఘ సేవకులు, హరిత మిత్ర డాక్టర్ గొళ్ళ భూపతి రావు ,అధ్యక్షులు జి,భూషణరావు ఆధ్వర్యంలో భద్రాచలం రిటైర్డ్ ఉద్యోగుల తో కలిసి కూనవరం రోడ్డు పాత ఎల్ఐసి దగ్గరలో ఉన్న రిటైర్మెంట్ ఉద్యోగుల కార్యాలయములో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్. తెల్లం వెంకట రావు ను పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడు మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు అన్నారు. మీ అందరి ఆదరాభిమానాలతో నేను గెలిచానని అందుకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాని తెలియచేశారు. అదేవిధంగా మీ సంఘ భవనమునకు టాయిలెట్స్, ఉత్తరం స్లాబ్ పెంచుటకు మరొక గది నిర్మాణమునకు అవసరమైన నిధులు, అందించే ప్రయత్నం చేస్తానని, మీకు ఏవిధమైన అవసరం వచ్చిన నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, మీ సమస్యలు పట్ల నేరుగా నాతో చెప్పుకోవచ్చని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డాక్టర్ గొల్ల భూపతిరావు అధ్యక్షులు జి, భూషణం మాట్లాడారు. మా విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయములో జనవరి నుండి మార్చి నెల వరకు లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ డా, గోళ్ల భూపతి రావు, లయన్ సిద్దులు , సుబ్బరా జు, లయన్ డా,చావ లక్ష్మినారాయణ, విశ్రా%శీ% తి ఉద్యోగుల సంఘ సభ్యులు జి.వెంకన్న, హనుమంత రావు, ఖాదర్, రామచందర్ రావు, నారిసింహులు, భాస్కర్, శేఖర్, తులసీదాస్, సత్యనారాయణ, మాణిక్య కుమారి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలపై భారం పడొద్దని ప్రజా పాలన ఉచిత దరఖాస్తులు అందజేత

**–మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)– ప్రజలపై భారం పడకుండా ఉండాలనె ఉద్దేశంతో ప్రజా పాలన దరఖాస్తులను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచితంగా దరఖాస్తులను అందజేసిందని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడు,ఎనిమిది,తొమ్మిది వార్డులలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మవద్దని దరఖాస్తులను సైతం అధికారులే ఇస్తారని, ఒక్క రూపాయి కూడా ప్రజల మీద భారం పడకూడదనే లక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచనల మేరకు మంగళవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 7, 8, 9 వార్డులను పరిశీలించినట్లు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందేందుకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలు ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, మేనేజర్ అంకు షావలి , మున్సిపల్ కౌన్సిలర్లు అంకె పాక నవీన్ కుమార్ , రేళ్ళ నాగలక్ష్మి, సామల మాధవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు సుదర్శన్ కోరి, ఎర్ర ఈశ్వర్ , రాజూరి మంజుల , గోపగాని రాజు, తదితరులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జెకె ఓసిలో నూతన సంవత్సర వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– స్థానిక జెకె ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని, జె కె ఉపరితల గని ఉద్యోగులు తమకు కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సకాలంలో వెలికి తీసి సింగరేణిలోనే ఆదర్శంగా నిలుస్తుందని,ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పులి పూర్ణ చందర్,ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య,సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్ ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ ) – మండల పరిధిలోని ముద్దులగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమంలో నిర్వహించే నెయ్యాభిషేకంలో పాల్గొని స్వాములు శబరిమలైకు తరులుతున్న నేపథ్యంలో వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చాతోపాటు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ ఉన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులు అందజేయండి

**–ఎంపీడీవో డి బాలరాజు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని రేపల్లె వాడ పంచాయతీలో రెండు రోజులపాటు ప్రజా పాలన దరఖాస్తులు తీసుకోబడుతుందని టెన్షన్ పడాల్సిన పనిలేదని నిదానంగా దరఖాస్తులు అందజేయాలని ఇల్లందు ఎంపీడీవో డి బాలరాజు అన్నారు. రేపల్లెవాడలో ప్రజాపాలన దరఖాస్తులు ముమ్మరంగా వచ్చాయని, మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులలో 704 కుటుంబాలకు 684 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో బాలరాజు తెలిపారు. ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్సు అందుబాటులో లేకపోయినా వాటీ నెంబర్లు వేసిన పర్లేదని ఆయన అన్నారు. అవకాశం ఉంటే ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ పెట్టాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ సర్పంచ్,ఉప సర్పంచ్, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**–డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని నాగారం, జగన్నాధపురం, సూరారం, పాండురంగాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలలో కొత్వాల పాల్గొన్నారు. ప్రజలు పెడుతున్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన నడుస్తున్నదని, ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల అమలుకై కృషి చేస్తున్నదన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ నాగరాజు, ఎండిఓ అప్పారావు, పిఆర్ ఏఈ అనిల్, సిడిపిఓ కనకదుర్గ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎంపీటీసీ లు భూక్యా శంకర్, మూడ్ ఉషారాణి, సర్పంచ్ లు బానోత్ అనిత, బానోత్ రాజ్యా, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, నాగారం ఉపసర్పంచ్ చందు, కాంగ్రెస్ నాయకులు ధర్మసోత్ ఉపేందర్, కోండం పుల్లయ్య, బాదార్ల జోషి, భరత్, బానోత్ బాలాజీ, మంగయ్య, పైడిపల్లి మహేష్, కుమార్, వుండేటి శాంతివర్ధన్, పలు శాఖల ఏఈ లు, అధికారులు, సిబ్బందిలి, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డ్ లో ఉన్న కానుకలను పెంచి ఇవ్వాలి

**–తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**

ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – సంక్షేమ బోర్డులో ప్రసూతి కానుక రూ 1లక్ష, వివాహ రూ 2 లక్షలు, మరణ రూ 10 లక్షలు కానుకులు పెంచి ఇవ్వాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మూకమామిడి ప్రాజెక్ట్ లో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచి పెంచాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిల్ ఇస్తామని చెప్పి కార్మికులను మోసం చేసిందని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా లేబర్ ఆఫీసులో కార్మికులను అధికారులు ఒత్తిడి చేస్తే సహించబోమని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులందరికీ సంక్షేమ కార్డులు మంజూరు చేయాలని, మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులకు షెడ్డు నిర్మించి ప్రభుత్వ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పు తల నరసింహారావు, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, బుగ్గ వెంకట్ నరసమ్మ, సంఘం అంజమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓరుగంటి శ్రీను, అధ్యక్షులు సూరం పుల్లారావు, కొంద్రు నాగరాజు,సహాయ కార్యదర్శి పొక్కిలి దానియేలు, కొడిమే నరసింహారావు, కొడిమే వీరభద్రం, సంగు శీను, భూక్య బద్రు, పాశం రాంబాబు, వేముల శ్రీను, కొంగల శ్రీను, పొక్కిలి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సరం సందర్భంగా సతీమణిని సన్మానించిన వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) – కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, షైనీశు రంభ, అనే పదాలకు విలువలను ఇచ్చి మనసా వాచా కర్మణా సహచరిణిగా సేవలు అందించే.. భర్త అడుగుజాడల్లో నడిచే సతీమణి ప్రేమ ఆప్యాయతలు సేవలను గుర్తించిన వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు ఆయన సతీమణి భానుమతి మల్లికార్జునరావుకు నూతన సంవత్సరం సందర్భంగా ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కొత్త సంవత్సరం అనగానే స్నేహితులతో బంధువులతో గడిపే భర్తలు కొందరైతే సతీమణి ప్రేమ అభిమానాలకు దాసుడైన వైస్ ఎంపీపీ ధారా ఎందరో భర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్ననాటి నుండే సేవాభావాలు కలిగిన వైసీపీ ధారా మల్లికార్జునరావు ఎందరో ప్రజలకు పలు సేవలను అందించిన ఆయన... జీవిత భాగస్వామి సేవలను గుర్తించి సన్మానించడం జీవిత భాగస్వామి విలువలను, చాటి చెప్పే క్రమంలో ఆయన ఆదర్శప్రాయుడిగా సతీ పతుల అన్యోన్యానికి అద్దం పడుతుంది కొత్త సంవత్సరం అంటే ఆశయాలే కాకుండా ఆలోచనల సైతం నూతన వరవడిని చాటే విధంగా ఉండాలనే ఆయన ఆలోచనకు పలువురు ఫిదా అవుతున్నారు. అభినందిస్తున్నారు.

## పాయం పర్యటనను విజయవంతం చేయండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారెంటీ పథకాల అమలు కార్యక్రమాన్ని పరిశీలించడానికి నేడు మండలానికి విచ్చేయుచున్న పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు పర్యటనను కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ మండల కో కన్వీనర్ ఎస్కే ఖదీర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పినపాక శాసనసభ్యులుగా ఎన్నికై పాయం మొట్టమొదటిసారిగా మండలానికి విచ్చేయుచున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ ఇంక్లైన్ లో 445 ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**– ప్రజాపాలనకు చురుకుగా పాల్గొంటున్న ప్రజలు**




చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం చుంచుపల్లి మండలం శ్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిరోజు 552 లబ్ధిదారులకు గాను 445 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని రెండో రోజు కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎవరు అపోహలు చెందవద్దని అధైర్య పడవద్దని ఏ అవసరం ఉన్న కార్యాలయంలో అధికారుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు సంబంధించి ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సర్పంచ్ ఆంగోటి మోతే కార్యదర్శి పాషా ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరిగింది. దరఖాస్తులు ఆశావర్కర్ అంగన్వాడీలు దరఖాస్తులు నింపుతూ క్రమపద్ధతిలో స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐ ఝాన్సీ, పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడీలు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన పినపాక ఎమ్మెల్యే పాయం



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక మండలంలోని జానంపేట గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చంద్రు వెంకట రాజేంద్రప్రసాద్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం కందుల జయరాజ్, దేవరాజ్ మాతృమూర్తి పుష్పమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్2/1/2024) టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సర జిల్లా వాల్ క్యాలెండర్లను మంగళవారం సింగరేణి మండల శాఖ ఆధ్వ ంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగేశ్వం ్రావు మాట్లాడుతూ.. క్యాలెండర్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాలెండర్లు, డైరీలు దిక్సూచిగా ఉపయోగపడతాయని తెలియజేశారు.విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలని కోరారు.ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శభాకా ంక్షలు తెలియజేశారు. నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శి యం.నాగేశ్వరరావు, బి.మంగీలాల్,సీనియర్ నాయకులు శేషయ్య కార్యదర్శులు కృష్ణారావు రామారావు,రామోజీ, రాంబాబు గంగాధర్ భాస్కర్,శిరీష,,నాగలక్ష్మి HM కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పై క్షేత్ర స్థాయిలో సమీక్ష



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

మద్దుల పల్లి మార్కెట్ నిర్మాణం పై రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లోజిల్లా కలెక్టర్, అధికారులు తదతరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి మాట్లాడు తూమద్దులపల్లి మార్కెట్ గత ప్రభుత్వం లో మొదలెట్టాని గతంలో ఇక్కడ ఉన్న మట్టి కొండలను కరగతీసి సొమ్ము చేసుకున్నా రని ప్రజలు చెప్తున్నారన్నారు. తప్పకుండా మార్కెట్ లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నామన్నారు .బాధ్యులైన ఎవరినీ వదిలిపెట్టేది లేదని ప్రజల రూపాయి ఎక్కడా దుర్వినియోగం కానివ్వం అని అన్నారు. భూముల భోజ్యం పై అనేక దరఖాస్తులు వచ్చాయని వాటన్నింటినీ విచారిస్తున్నామ నిఇటీవలే ఓ కార్పొరేటర్ అడ్డగోలు వ్యవహారం చేశాడని దానిపై కలెక్టర్ విచారణ చేసి స్వాధీనం చేసుకున్నామని ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.ప్రత్యేక విభాగం పెట్టీ కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 2010లో సీనియర్ జర్నలిస్ట్‌పై పెట్టిన పరువు నష్టం కేసు కొట్టివేత...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 2/1/2024)పత్రికలో రాసిన వార్త పై కారేపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ భీమవరపు శ్రీనివాసరావు పై వేసిన పరువునష్టం కేసును కొట్టివేస్తూ ఖమ్మం 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వినుకొండ మాధవి మంగళవారం తీర్పు చెప్పారు.జర్నలిస్ట్ తరుపు కేసును వాదించిన సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్త కమలాపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విచారణకు సంభందించి 2010 లో ఈనాడు దినపత్రికలో వార్త ప్రచురితమైంది.ఈ వార్త పై కమలాపురం గ్రామానికి చెందిన గ్రామ సమాఖ్య నిర్వాహకురాలు కోర్టులో ప్రైవేట్ కంప్లయింట్ ద్వారా కారేపల్లి పోలీస్ స్టేషన్లో పరువునష్టం కేసు నమోదు చేయించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి సరైన ఆధారాలు లేనందున కేసు కొట్టి వేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ...పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే వారికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. ఉద్దేశ పూర్వకంగా విలేకరులను ఇబ్బంది పెట్టే వారిని పట్టించుకోకుండా నిజాయితీగా,నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టులకు వృత్తి పట్ల మనోధైర్యాన్ని నింపేందుకు ఈ తీర్పు ఎంతగానో దోహద పడి నీతి,నిజాయితీ,ధర్మం,న్యాయం ఎప్పటికీ విజయం సాధిస్తుందనే నమ్మకం కలుగుతోంది.

# ఇల్లందు ఎమ్మెల్యేను సన్మానించిన కామేపల్లి జర్నలిస్టులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

శాసనసభ్యులుగా ఎన్నికై మొదటిసారి కామేపల్లి మం డలానికి వచ్చిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనక య్యను మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్లబోయిన రాము, చిలుముల రమేష్, కొర్ర గోపీ , షేక్ ఇబ్రహీం, రాయల భిక్షం, మేకల మల్లిఖార్జునరావు, కొమ్మినేని శివనాగశేషు తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో లాప్టాప్ వితరణ



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అద్వర్యం లో బిటెక్ చదువుతున్న వైరా కు చెందిన ఆకాష్ కు వున్నత చదువు నిమిత్తం లాప్టాప్ అందించారు ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు లాప్టాప్ లే కాకుండా చదువు నిమిత్తం ఆర్థిక సహాయం లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా అందించాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జీయంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సీ లగడపాటి ప్రభాకరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, తోటకూర శ్రీకాంత్ ,గంగవరపు కిషన్ , డాక్టర్ కృష్ణచైతన్య ,మద్దెల రవి ,వుయ్యూరు రామకృష్ణ, ఎదునూరి సీతారాములు,వజినేపల్లి చక్రవర్తి , జాలా మహాలక్ష్మిపాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -చెరుకూరి పూర్ణచంద్రరావు



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 2 రఘునాథపాలెం మండలం కోయచలక ఉపసర్పంచ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు 2024 నూతన సంవత్సరం సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని చెరుకూరు పూర్ణచం ద్రరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య కమంలో కోయచలక గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు...ఎంపీడీఓ,తహసీల్దార్

## -అభయ హస్తం గ్యారంటీలను దరఖాస్తులు స్వీకారం..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంపి డిఓ, తహశీల్దార్ మహా లక్ష్మి, తఫజుల్ హుస్సేన్ పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా మంగళ వారం చిన్నగోపతి ,పెద్దగోపతి, తీగలబంజర,సాలెబంజర గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు.చిన్నగోపతి సర్పంచ్ జిల్లా. మహేష్ ,దానెల్,అబ్దుల్ బీ,లకవత్.నీల అధ్యక్షతన నిర్మావహించిన గ్రామసభలలో మాట్లాడుతూ అభయ హస్తం గ్యారంటీల పై ఎటువంటి అపోహలు అవసరం లేదని దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వస్తాయని తెలిపారు.గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వటానికి అందుబాటులో లేనివారు ఈ నెల 6వ తేదీ వరకు అందించ వచ్చని సూచించారు.ఈ కార్యక్రమలో జడ్పిటిసి సభ్యులు పోట్ల.కవిత,ఎంపిటి ప్రభాకర్ రెడ్డి, విద్యుత్ ఏఈ సురేష్,ఏవో బాలాజీ,ఎంపిటిసి ప్రసాద్, ఏపీలో అమ్మజాను,ఈసీ సునీల్,పంచాయతీ కార్యదర్శి లు భార్గవి ,మురళి, రాంకి,నాగేశ్వరావు,హెల్త్ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు...

# నా గెలుపుకు మీరు సహకరించారు... మీ అభివృద్ధికి నేను సహకరిస్తా



- ప్రజల వద్దకే పాలన
- వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తాం
- మీ నమ్మకాన్ని నిలబెడతాం
-ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

నా గెలుపుకి మీ అందరి సహకారం ఉందని, మీ అందరి అభివృద్ధికి ఇకనుండి నేను సహకరిస్తానని ప్రజలకు మాటిచ్చారు శాసనసభ్యురాలు డా. మట్టా రాఘమయి దయానంద్ విజయ్ కుమార్. మంగళవారం పట్టణంలోని 10 ,11, 13 , 19 వార్డులలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వంద రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం " ప్రజా పాలనా "కార్యక్రమంతో ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చారన్నారు. ప్రజలకు మరింత సేవా, ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించే అవకాశం, గౌరవం అందించిన ప్రజలందరికి ధన్యవాదములు తెలిపారు. ఎటువంటి రాజకీయ పక్ష పాత ధోరణి లేకుండా ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు అందించటమే మన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గం లోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలరాణి గణేష్, వార్డు కౌన్సిలర్లు పద్మ జ్యోతి రవీందర్ రెడ్డి, అమరవరపు విజయనిర్మల, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి, సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, రజియా, సింగవరపు వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెన్కో ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి సబ్ స్టేషన్ లో జెన్కో ఉద్యోగులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి, గంగారం లో ఫోర్మేన్స్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ట్రాన్స్కో నుండి తమ స్వంత సంస్థ అయిన జెన్కో కు వెళ్లేందుకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఏఈ వైవి చరణ్ ఘనంగా వీడ్కోలు పలికారు. సత్తుపల్లి, దమ్మపేట, వేంసూరు, పెనుబల్లి, చంద్రుగొండ మండలాలతో పాటు సింగరేణి, కాకతీయ షుగర్స్, రిత్విక్ పవర్ ప్లాంట్, తాళ్లూరి టెక్స్టైల్స్ కి కరెంటును అందించే 132 కెవి గంగారం 132 కెవి, పెనుబల్లి విద్యుత్ ఉపకేంద్రం లో గత మూడున్నరేళ్లుగా తమ సేవలను అందించిన ఫోర్మేన్స్ కృష్ణ, సత్యనారాయణ, గఫూర్, సోందు, శేఖర్ బాబు, శ్యామ్ కు విద్యుత్ అధికారి ఏఈ వైవి చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికుమార్, రాంబాబు, సాంబశివరావు, సమీనా, పాషా,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఎస్సీ సెల్ అధ్యక్షుడు టోనీ చీరలు పంపిణి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 2) సింగరేణి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ)మేదరి రాజాలు తమ తండ్రి స్వర్గీయ మేదరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం మంగళవారం కారేపల్లి మండలం భరత్‌నగర్‌కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్ళి మహిళలకు చీరలను పంపిణి చేశారు.తండ్రి జ్ఞాపకార్థం తనయులు కాలనీలోని ప్రతి ఆడపడుచుకు చీరలు అందజేసి తమ దాతృత్వం చాటారు.నూతన సంవత్సర వేడుకలను కేక్‌కట్ చేసి జరిపిన వారి కుటుంబం అనంతరం చీరలను అందజేశారు.ఈసందర్భంగా మేదరి వీరప్రతాఫ్ మాట్లాడుతూ పేదలకు తమ కుటుంబం చేతన్నైన సాయం చేయటానికి ఎల్లవేళ్లలా ముందుంటామన్నారు. చీరలు అందించి దాతృత్వం చాటిన టోనీ కుటుంబ సభ్యులను కాలనీ వాసులు కొనియాడారు.ఈకార్యక్రమంలో మేదరి ఎలిజబెత్‌రాణి,కూలి మూత మేస్త్రీలు బద్దె రాధమ్మ, తుపాకుల నాగమణి, కాంతమ్మ పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతీ సీహెచ్సీలో కోవిడ్ వార్డులు ఏర్పాటు

-సత్తుపల్లి,మధిరలో వంద పడకల హాస్పిటల్స్ త్వరలో ప్రారంభం

-కోవిడ్‌ను ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్నాం, -జిల్లాలో 25 మంది వైద్యులను డిప్యూటేషన్ ఏర్పాట్లు

-జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ బీ. వెంకటేశ్వర్లు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

జిల్లాలో ప్రతీ సీహెచ్సీ లో కోవిడ్ వార్డుల ను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ డాక్టర్.బీ.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సీహెచ్సీ ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రతీ సీహెచ్సీ లో 20 లేదా 30 బెడ్స్ తో కోవిడ్ వార్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందులో అవసరమైన పరికరాలు, ఆక్సిజన్ అన్ని సిద్ధంగా ఉన్నటు తెలిపారు.కోవిడ్ ను ఎదుర్కునేందుకు జిల్లా యంతాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటించాలని అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటించాలని అప్రమత్తంగా చేసినట్లు తెలిపారు. కోవిడ్ వేరియంటల్ వలన ప్రమాదం లేదని ఆందోళన చందనవసరం లేదని అన్నారు. కోవిడ్ పర్యవేక్షణ కోసం హాస్పటల్ ఒకరు చొప్పున నోడల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సిహెచ్సిలో వైద్యులు పోస్టులను భర్తీ చేసేందుకు సర్దుబాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 25 మంది వైద్యులను డిప్యూటేషన్ వేసినట్లు తెలిపారు.సత్తుపల్లి, మధిరలో ఈ నెల ఆఖరిలో వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు సిద్ధంగా సిబ్బంది ని పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి,వైద్యాధికారులు డాక్టర్.కే.రాజేష్,ఆర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి

- సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)

క్రైస్తవుల సమస్య లపై జిల్లా కలెక్టర్ ను క్రైస్తవ నాయకులు బిషప్ కె లాజర్స్ కల్వరి టెంపుల్ డాక్టర్ సతీష్ కుమార్ బృందము కలెక్టర్ కలిసి క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసి కల్వరి టెంపుల్ తరఫున ప్రత్యేకమైన బహుమానం వారికి అందజేయటం జరిగింది.కలెక్టర్ సంతోషంగా స్వీకరించి ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని కూడా క్రైస్తవ నాయకులను అడిగి తెలుసుకున్నారు .దైవ సేవకులు కలెక్టర్ కొరకు తెలంగాణ ప్రభుత్వం కొరకు ప్రార్థన చేస్తామని తెలియజేశారు. ఇందులో కలవరి టెంపుల్ ప్రతినిధులు శ్రీనివాస్ రావు సుధాకర్ బృందము, ఇండిపెండెంట్ చర్చెస్ యూనియన్ బిషప్ కే లాజరస్ వారి బృందం ,రమేష్ మొదలగువారు కలిసినారు.నూతన సంవత్సరం మన రాష్ట్రము మన దేశం మన జిల్లా సుభిక్షంగా, సంతోషంగా ,శాంతి, సమాధానాలతో ఉండాలని ప్రార్థించారు.కమ్యూనిటీ హాలు సమస్య కూడా త్వరగా పరిష్కరించమని కోరారు.

# విద్యుత్ లైన్ వేయాలని ఏ ఈ కి వినతి...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...

విద్యుత్ లైన్ వేయాలని ఏ ఈ సురేష్ కు వినతిపత్రం అందజేశారు.మండలంలోని చిన్నగో పతి గ్రామంలో సర్పంచ్ జిల్లా.మహేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో 7 వార్డు ప్రాంతంలో నివసిస్తున్న పలు కుటుంబాల సంబంధించిన వారు విద్యుత్ ఏ ఈ ని కలిసి బాధను విన్నవించారు.లైన్ దూరంగా ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని రెండు స్తంభాల దూరం నుండి సర్వీస్ వైర్లు ద్వారా వినియోగించే వైర్లు సాగి సప్లై పోతుందని విన్నవించారు.స్పందించిన అధికారి పరిష్కరించు టకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ సవల్ల. ముత్తయ్య, పగడాల.నగేష్,వీరస్వామి, సవల్ల. నరసింహారావు పాల్గొన్నారు.

# రమణమూర్తికి జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఖమ్మం జిల్లా స్థాయి కవితల పోటీలో సత్తుపల్లి కి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి రమణమూర్తి ప్రథమ స్థానం సాధించారు. ఖమ్మంలోజరిగిన బహుమతి ప్రధానో త్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ముఖ్యఅతిథిగా రమణమూర్తికి ఈ బహుమతిని అందజేసి అభినందించారు. రమణ మూర్తి ప్రస్తుతం సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. బహుమతి సాధించిన సందర్భంగా మంగళవారం విశ్వశాంతి లో జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వ రరావు , నారుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు , విద్యార్థులు రమణమూర్తిని శాలువాతో సత్కరించారు.

# పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు పదికి పది మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పిఎంహెచ్ హాస్టల్స్‌లో పదవ తరగతి చదువు చున్నా గిరిజన బాల,బాలికలు ముఖ్యంగా స్లో లెర్నర్, ఈ గ్రేడ్ ఉన్న బాల, బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ శ్రద్ధ కనబరచి, ఇప్పటినుండే పదవ తరగతిలో 10/10 గ్రేడ్ వచ్చేలా సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్లు చొరవ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఇల్లందు డివిజన్ ఏటీడీవోల పరిధిలోని హెచ్ఎం, వార్డెన్ లతో రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ముఖ్యంగా ఇల్లందు డివిజన్ పరిధిలోని 13 ఆశ్రమపాఠశాలలు, 03 హాస్టల్స్, 07 పీఎంహెచ్ హాస్టల్స్ లో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు ,పిల్లలు 100% హాజరయ్యే విధంగా కృషి చేయాలని, అలాగే సబ్జెక్ట్ టీచర్లు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని, ఇప్పటి నుండే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు 100 రోజుల ప్రణాళిక ప్రకారం డైలీ స్లిప్‌టెస్ట్, వారం వీక్లీటెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని, సులభ పద్ధతిలో ఇంగ్లీషు, లెక్కలు విద్యార్థుల చేత చేయించడానికి రూపొందించిన వీడియో గ్రాఫ్‌ను తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలన్నారు. ముఖ్యంగా ఈ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హెచ్ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు అందరూ తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని, పాఠశాలలకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్, ముఖ్యంగా కంప్యూటర్, సిసి కెమెరాలు, టీవీలు సక్రమంగా పనిచేయాలని, ప్రొజెక్టర్ పనితీరు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తున్నది, వాటి వివరాలు పొందుపరచాలన్నారు. అలాగే కంప్యూటర్, ప్రొజెక్టర్ డైలీ విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేకంగా ఒక టీచర్ను నామినేట్ చేయాలని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పదో తరగతిలో స్లో లెర్నర్ విద్యార్థుల కొరకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ,సబ్జెక్ట్ టెక్స్ట్ బుక్స్ ఇప్పటికే సరఫరా చేసినందున ప్రతిరోజు విద్యార్థిని, విద్యార్థుల చేత వారికి అర్థమయ్యే రీతిలో చదివించాలని, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకొని ప్రత్యేకమైన మెనూ ప్రకారము పౌష్టికారమైన ఆహారం అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ,అందుకు వార్డెన్లు ప్రతిరోజు మెనూ సక్రమంగా అందుతున్నది లేనిది చూడాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మాత్రం 10/10 రిజల్ట్ వచ్చేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అన్నారు. ఇల్లందు ఏటిడిఓ పరిధిలోని కొన్ని ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో త్రీఫేస్ కరెంటు సమస్య, చిన్న చిన్న మరమ్మత్తులు ఉండడం వలన విద్యార్థిని, విద్యార్థులకు రాత్రిపూట చదువుకోవడానికి చాలా ఇబ్బంది కలుగుతున్నదని, ఏటీడీవో రూపాదేవి పిఓ దృష్టికి తీసుకొని వెళ్లగా ఎక్కడ సమస్యలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు వీలైనంత తొందరగా సమర్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినికి పివో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎమ్ఓ రమణయ్య, ఇల్లందు ఏటిడిఓ రూపాదేవి జిసిడిఓ అలివేలు మంగతాయారు, రమణమూర్తి, పోశాలు, హెచ్ఎంలు ,వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేయాలి

– జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ మార్గదర్శకాలు, లక్ష్యాలకనుగుణంగా అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నూతన సంవత్సర కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో అన్ని శాఖల అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వం శాఖలకు కేటాయించిన లక్ష్యం మేర విధులు నిర్వహిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. గత నెల 28వ తేదీ నుండి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరికి చేర్చి అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. జిల్లాను అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజల సహకారం చాలా అవసరమని చెప్పారు. ప్రజా ప్రతినిధులు ప్రజసహకారంతో జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు అందరం భాద్యతగా కృషి చేద్దామని చెప్పారు. మారుమూల ప్రాంతాలు గిరిజనులు అధికంగా నివసిస్తున్న మన జిల్లా ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దరి చేర్చడంలో విశేషంగా కృషి చేస్తున్నామని, ఇంకను మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా సేవలను అభినందించారు. నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధిని సాధించి రాష్ట్రంలో రోల్ మోడల్‌గా నిలపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్‌రాజు, జడ్పి సీఈవో విద్యాలత అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ కంచర్ల చంద్రశేఖర్‌రావు, గెజిటెడ్ యూనియన్ అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య, టీఎన్ జీవో అధ్యక్షుడు రామారావు, రెవెన్యూ ఉద్యోగులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది. నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షుడు రామ్ రవి, సిబ్బంది.

## స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన వీరయ్యకు సన్మానం

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన చిలకబత్తిని వీరయ్యను మంగళవారం స్వేరోస్ జిల్లా కార్యాలయంలో స్వేరోస్,బియస్పి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్,స్వేరోస్ జిల్లా అధ్యక్షులు హరిబాబు లు మాట్లాడుతూ 2012 లో డా. ఆర్. యస్. ప్రవీణ్ కుమార్ చైర్మన్ గా స్థాపించిన స్వేరోస్ లో 2012లో చేరి స్వేరో భావజాలాన్ని మురుముల గ్రామాలకు విస్తరించేందుకు విశేష కృషి చేసిన వీరయ్య అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులు కావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. పదవులు అనేవి భాద్యతలను పెంచుతాయని వాటిని సవాలుగా స్వీకరించి రాష్ట్రంలో స్వేరోస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చెనిగరపూ నిరంజన్ కుమార్,నాగుల రవికుమార్,శ్రీను,లోకేష్, సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య అక్షింతల పంపిణి

– పట్టణంలో గడపగడపకు అందచేత





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – అయోధ్య రామమందిరం ప్రారంభానికి ముందుగా దేశవ్యాప్తంగా అక్షింతలు పంపిణి చేసే కార్యక్రమంలో భాగంగా ఇటివల కొత్తగూడెం పట్టణంలోని రామయ్య అక్షింతలు చేరుకున్నాయి. సదరు అక్షింతలను విశ్వహిందూపరిషత్, రామయ్య భక్తులచే మంగళవారం పట్టణంలోని పెద్దబజార్, చిన్నబజార్, గణేష్‌బస్తి తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రామయ్య భక్తులతో పాటు విశ్వహిందూపరిషత్ కార్యకర్తలు ఒక పండుగలా మేళాతాళాల మధ్య ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు రంగాకిరణ్, విశ్వహిందూపరిషత్ సభ్యులు దారా రమేష్, వందనపు శ్రీధర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లపోతు సాయిబాబు, కంబంపాటి రమేష్, మదన్‌మోహన్ రెడ్డి, డిల్లీ రాజేశ్వరరావు, వారణాసి సురేష్, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బాలాజీ నగర్ లో వెల్లువలా ప్రజాపాలన దరఖాస్తులు.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) – మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు లు వెల్లువలా వచ్చాయని సర్పంచ్ పాయం స్వాతి అన్నారు. బాలాజీ నగర్ లోని 999 కుటుంబాలకుగాను 835 దరఖాస్తులు వచ్చాయని స్వాతి తెలిపారు. బాలాజీ నగర్ గ్రామ కార్యదర్శి నీలిమారెడ్డి మాట్లాడుతూ అందరి దరఖాస్తులు తీసుకుంటామని, బుధవారం సైతంప్రజాపాలన దరఖాస్తులు తీసుకోబడతాయని ప్రజలు ఇబ్బందులకు గురి కావద్దని ఆమె అన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు సైతం దరఖాస్తుదారులకు తగు సూచనలు ఇస్తూ సహకరించారు. పాయం ఆంజనేయులు, మహమ్మద్ ఘాజి, అంగన్వాడి కార్యకర్త పద్మ మహేష్ అందరికీ అందుబాటులో ఉంటూ తగు సూచనలు సలహాలు ఇస్తూ దరఖాస్తులు నింపుతూ సహకరించారు. మొదటిరోజు గ్రామ కార్యదర్శి నీలిమారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణి సిఎండిగా బలరాం నియామకం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సంస్థలో ప్రస్తుతం డైరెక్టర్-పా గా విధులు నిర్వహిస్తున్న ఎన్.బలరాంకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణికి గత ఎనిమిదేళ్ళుగా సిఎండిగా పనిచేస్తున్న ఎన్.శ్రీధర్‌ను రాష్ట్ర ప్రభుత్వ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సంస్థకు అదనపు బాధ్యతలు చేపట్టిన ఎన్.బలరాం గత ఐదేళ్ళ కాలంగా సింగరేణిలో ఫైనాన్స్ డైరెక్టర్‌తో పాటు డైరెక్టర్-పాగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా బలరాంకు సింగరేణి సంస్థలోని అనేక విభాగాల్లో ప్రావీణ్యత సంపాదించడంతో కార్మిక సంక్షేమం సంస్థ అభివృద్ధి ఉత్పత్తి ఉత్పాదకతపై పట్టు పెంచుకున్నారు. ఆయనలో ఉన్న పట్టును గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎండిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతపై దృష్టి సారించడమే కాకుండా ఉన్నతాధికారులను కార్మికవర్గాన్ని ఆ దిశగా పయనింపచేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తిని నిర్దేశించగా ఆ లక్ష్యాలను సాధించేందుకు బలరాంపై మరింత భారం పెరిగింది. కాగా సిఎండిగా బలరాంకు అదనపు బాధ్యతలు అందించడం పట్ల బిఎంఎస్ అనుబంధ ఎబికెంఎస్ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు పి.మాధవనాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయడం జరుగుతుందని పరిశ్రమ అభివృద్ధి, కార్మిక సంక్షేమ పట్ల చిత్తశుద్ధికలిగిన అధికారి అని కొనియాడారు. సింగరేణి అభివృద్ధికి బలరాం ఎంతగానో కృషి చేస్తారన్నారు. బలరాం నియామకం పట్ల కార్మికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎర్రగుంట పీహెచ్చీలో ఆశా డే నిర్వహణ



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారులు ప్రియాంక, తన్మయ్ ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, శ్వాసకోశ వ్యాధులపై సిబ్బందికి అవగాహన నిర్వహించి ప్రజలకు అర్థమయ్యేలా ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. సిబ్బంది విధి నిర్వహణలో ఇచ్చిన టార్గెట్లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, వెంకటేశ్వరరావు, జయలక్ష్మి, కృష్ణయ్య, ఎస్తర్ రాణి, నాగేశ్వరరావు, శారారాణి, ప్రసాద్, కళ్యాణ్, హారిక, రాందాస్, సుశీల, ప్రేమలత, పొన్నారి, లక్ష్మి, సుహాసిని, నాగజ్యోతి, భవాని, పుష్పరాజ్యం, శంకర్, లక్ష్మి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోదెం వీరయ్య పుట్టినరోజు వేడుకలు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోపట్టణ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తెలంగాణ టిసిసి ఉపాధ్యక్షులు పోదాం వీరయ్య జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు. పోదాం వీరయ్య మంచి ఆరోగ్యంతొ వుండి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వారి కృషి అవసరమని ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ జగన్నాథం, జీవి భద్రం, ఈశ్వర్ గౌడ్, పింగళి నరేష్, ఈసం నరసింహ, ఎల్ కృష్ణ, ఎండి అత్తర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలి పల్లిస్వరూప, మేదరి నిర్మల, రాజేందర్, జాన్సన్, రామకృష్ణ, బాల ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారవేత్తలు





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, అడిషనల్ కలెక్టర్ రాంబాబుకు మంగళవారం కొత్తగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ కో-ఆర్డినేటర్ పల్లపోతు శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వ గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ.



సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోనీ సుజాతనగర్,గరీబ్ పేట, సర్వారం గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు.సర్వారం గ్రామపంచాయతీలో 858 దరఖాస్తులు,సుజాతనగర్ గ్రామపంచాయతీలో 1150, గరీబ్ పేట గ్రామపంచాయతీలో 740 దరఖాస్తులు, మొత్తం 2748 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,ఎంపీటీసీలు,కో ఆప్షన్ నెంబర్లు,టీం లీడర్లు,జడ్పీ సీఈవో విద్యాలత, స్పెషల్ ఆఫీసర్ త్రినాథ్ బాబు, ఎంపీడీవో,తహశీల్దార్, ఏఈ పీఆర్, టీం సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా పొదెం వీరయ్య పుట్టినరోజు వేడుకలు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య పుట్టినరోజు వేడుకలు ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను మరువలేనివని, నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త పొదెం అని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బసీరుద్దీన్, పినపాక మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ అత్తె లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, జరుపుల రాము నాయక్, సుతారపు వీరన్న,వారా శంకర్, యాలం బుచ్చిబాబు, కొండేరు సంపత్, కొండేరు పుల్లయ్య, వీర ముష్టి నరసింహారావు, గంగిరెడ్డి సంజీవరెడ్డి, వెన్నెల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలను వివరించిన యాకుబ్ షావలి



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్).- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి షేక్ షావలి మంగళవారం తన చాంబర్లో కలసి వినతిపత్రం అందజేసి మున్సిపల్ కార్మికుల సమస్యలను వివరించారు. మూడు నెలలుగా ఇల్లందు మున్సిపల్, యన్ మమ్ అర్ కాంట్రాక్టు రిక్షా కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉండటం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిఆర్సి బకాయిలు 13 నెలలుగా ఇవ్వలేదన్నారు.ఎన్ ఎమ్ ఆర్ రిక్షా కార్మికుల పిఎఫ్ 2018 నుండి జమ చేయడం లేదని, కాంట్రాక్టు కార్మికుల 17 నెలల పిఎఫ్ జమ చేయలేదని,ఇల్లందు మున్సిపాలిటీకి అవార్డులు తెచ్చిన కార్మికులు ఇవాళ అర్థాకలితో పని చేస్తున్నారని అన్నారు. నేడు కార్మికులకు పూట గడవక ఇబ్బందులు పడుతున్నారని, కార్మికులు సమ్మెకు పోకముందే తమరు జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాయని కృష్ణ,సంధ్య, ఉమా ఏల్లబాయి లక్ష్మి, మీనా,సుజాత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సి ఎండిగా బలరాం నియామకం



– హర్షం వ్యక్తం చేసిన సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి డైరెక్టర్ ఫైనాన్‌సస, డైరెక్టర్ –పా గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్.బలరాంను సంస్థ సిఎండిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు నియమించడం పట్ల సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ సంస్థ సిఎండిగా బాధ్యతలు తీసుకున్న బలరాంని నూతన బొగ్గుబావులు తీసుకురవావాలని, సింగరేణిని రావాల్సిన బకాయిలను వసూలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. 35 సంవత్సరాలు దాటి ఉద్యోగం రాని పిల్లలకు 40 సంవత్సరాల వరకు అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గిరిజన అధికారికి అత్యునమైన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేన ధన్యవాదాలు తెలిపారు. బలరాంని పూర్తికాలం చైర్మన్‌గా కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ జిఎం అందెల ఆనందరావు, కార్పోరేట్ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ మోరే రమేష్‌కుమార్, బ్రాంచి కార్యదర్శి ఎం.సురజ్, సెంట్రల్ వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ బాలరాజు, కార్పోరేట్ ఏరియి లైజన్ ఆఫీసర్ మాల కొండయ్యు, కొత్తగూడెం ఏరియా లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, జి.అనిల్‌కుమార్, సెంట్రల్ కమిటీ ఆర్గనైజర్ జిమిడి మల్లేష్, కేంద్ర కమిటీ మెంబర్ పొనగంటి అంకూష్, పాల్గొన్నారు.

## శ్రమజీవులు విముక్తికోసం నిరంతరం శ్రమించిన బర్దన్

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
– ఘనంగా ఏబి. బర్ధన్ 8వ వర్ధంతి

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన ఏబి.బర్ధన్ ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ భద్రాది జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి.బర్ధన్ 8వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత బర్దన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. నాగ్పూర్లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించాదని, నగర పార్టీ, విదర్భప్రాంత పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపాడన్నారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీ కేంద్రంగా పనిచేశారని, ఆ సమయంలో విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో బలమైన ఏఐటియుసి యూనియన్ను నిర్మించడంతోపాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియన్లంటిని కలిపి జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు చేశాడన్నారు. రక్షణరంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ముందుకు నడిపాడన్నారు. 16 సంవత్సరాలపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేషసేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేశారని, వామపక్ష నాయకులతో సుహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక, రాజకీయ చర్చలు సాగించారన్నారు. రిజర్వేషన్లు, కార్మిక సమస్యలపై అనేక రచనలు చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తరణకోసం, శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన బర్దన్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, మాతంగి లింగయ్య, లక్ష్మినారాయణ, వేల్పుల భాస్కర్, బి.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ





– ఇద్దరు మృతి. ఒకరికి తీవ్ర గాయాలు..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన రేగుల నరసింహారావు, వెంకటేశ్వరరావు తమ ద్విచక్ర వాహనంపై పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వారి కుమార్తెలను నూతన సంవత్సరం సందర్భంగా కలసి వస్తున్న సందర్భంలో నల్లగుంట గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడం జరిగింది. ఢీ కొట్టిన ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చుని ఉన్న రేగుల నరసింహారావు (38) తలకు బలమైన గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ క్రమంలోనే వెంకటేశ్వరరావుకు తీవ్ర గాయాలు కాగా…ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు రాచలపల్లి గ్రామపంచాయతీ దెబ్బగూడెం గ్రామానికి చెందిన బుద్ధ పుల్లారావుకు కాలు విరిగి అధిక రక్తస్రావం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై రవికుమార్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## బోడు గ్రామపంచాయతీలో ఓపెన్ ఫోరం తనిఖీలు.





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని బోడు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ఓపెన్ పోరం సామాజిక తనిఖీలు మంగళవారం నిర్వహించినట్లు ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. 14 విడత సామాజిక తనఖి టేకులపల్లి మండలం లో 36 గ్రామ పంచాయతీలలో 31.12.2023 నుండి 10.01.2024 వరకు 12 బృందాలుగా స్టేట్ రిసోర్స్ పర్సన్ సురేష్ నేతృత్వంలో జరుగుతుందని తెలిపారు. ఒక్క బృందానికి ఒక డిస్టిక్ రిసోర్స్ పర్సన్, ఇద్దరూ వీఆర్పీలు తనిఖీ చేస్తున్నారని, 11.01.2024 వ తేది టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ఓపెన్ ఫారం నిర్వహించబడునున్నారు. ఆడిట్ నిర్వహించు మొత్తం కూలి ఖర్చు రూ.5,24,67,105/, సామాగ్రి ఖర్చు రూ.73,68,752/– మొత్తం రూ.5,98,35,877/– ల సమాచారం అన్నారు. మండలంలోని ఉపాధి హామీ పథకం అర్హులు సహకరించాలని కోరారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేటీపీఎస్ అధికారులు .



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన సంవత్సరమును పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు కెటిపిఎస్ –5, 6వ దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, కెటిపిఎస్–7 దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఈలు వై.వెంకటేశ్వర్లు, డి.వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయంని సన్మానించిన అనుచరులు

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – కరకగూడెం మండలంలో పర్యటించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని వారి అనుచరులైన చిరుమళ్ళ గ్రామానికి చెందిన ఎర్ర సురేష్, మాజీ సర్పంచ్ సమ్మక్క, కరకగూడెం గ్రామానికి చెందిన జలగం కృష్ణ వారి నివాసాలలో శాలువాతో సన్మానించి పూలబొకే అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) చుంచుపల్లి మండలంలో ప్రభుత్వంచే చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీలపై – ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా మంగళవారం 4 వ రోజు రామాంజనేయ కాలనీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎంపీపీ అధ్యక్షురాలు బాదావత్ శాంతి, సర్కిల్ ఇన్స్పెక్టర్ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, తాసిల్దార్ పీ.కృష్ణ, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, చుంచుపల్లి మండలం ఎంపిటిసి సరస్వతిముక్తి, సర్పంచ్ సరితజ్ఞానమూర్తి, వార్డుమెంబర్లు, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, చుట్టుపక్కల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, ఐకెపి సీసీలు మొదలగు వారందరూ కూడా పాల్గొన్నారు. ఇట్టి ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం ఉదయం నుంచి మంచి స్పందన తోటి ప్రజలందరూ తండోపతండాలుగా దరఖాస్తులు రావడం జరుగుతుంది. దరఖాస్తులు ఇచ్చు విధానము, రశీదులు ఇచ్చే విధానాన్ని జడ్పీ చైర్మన్, ఎంపీపీ, సిఐ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గ్రామపంచాయతీలో 1200 పై హౌస్ హోల్డ్స్ ఉన్నందున రెండు రోజులు ఈరోజు రేపు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ గ్రామసభ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. అదేవిధంగా ప్రతిక్షణం మైకులలో దరఖాస్తుదారులకు తగు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా తదుపరి 4, 5, 6 తేదీలలో కూడా గ్రామపంచాయతీ కార్యాలయం నందు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలియజేయడం జరిగింది.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలి



**– ఎస్ఐ రాజ్ కుమార్**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యార్థులు చిననాటి నుండి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం సారపాకలోని బ్రిలియంట్ స్కూల్ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న సమయంలోనే విద్య యొక్క ప్రాధాన్యతను తెలుసుకొని కష్టపడి చదివి మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకొని మీ భవిష్యత్తు బాగుండాలని భగవంతుడు కంటే మీ శ్రేయస్సుని కోరే మీ తలిదండ్రులకు, మీకోసం ప్రతీ క్షణం తపనపడే పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా భవిష్యత్ లో విలువలతో కూడిన సూచనలు ఇచ్చారు. ఇలాంటి టెస్టులు పెట్టడం వలన విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ ఆర్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థుల్లో చురుకుదనం ఉంటుందని తెలియజేశారు. అనంతరము ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులని ప్రధానం చేశారు జీకే టాలెంట్‌లో సీనియర్ విభాగంలో మొదటి బహుమతిని సాధించిన వల్లిశ్రీ అలివేణి విజయ బహుమతి, సీనియర్ విభాగంలో చతురవత్సల్, తృతీయ బహుమతి సీనియర్ విభాగంలో జి.మోనిష్ఐరి, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి జి.శాన్వి, ద్వితీయ బహుమతి డి.సింహవర్ధన్ రెడ్డి, తృతీయ బహుమతి కే.సురేంద్రచారిలకు ప్రదానం చేసారు. బ్రిలియన్ మెగా క్రికెట్ టోర్నమెంట్లో ఆరవలి హౌస్ క్రికెట్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. రన్నర్స్‌గా ఉదయగిరి హౌస్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**– తెలంగాణ ఉద్యమకారుల అమరవీరులకు ఘన నివాళి**
**– జేఏసీ జిల్లా కన్వీనర్ చార్వాక**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు మంగళవారం ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కన్వీనర్ చార్వాక మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎంఎన్ఆర్. కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు భవిష్యత్తు కార్యాచరణ పేరుతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకి తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ కోదండరాం, గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజరవుతారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో, ప్రధాన పట్టణాలు, మండలకేంద్రాల్లో, గ్రామాల్లో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు రేపటి సమావేశంకు హాజరై భవిష్యత్తు కార్యాచరణ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీకటి కార్తిక్, తెలంగాణ ఉద్యమకారులు నవతన్, తెలంగాణ సురేష్ , వల్లాల భరత్, జాడి మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# టిఎస్‌జి లెక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వెంకటముత్యం



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సాంస్కృతిక విభాగము రాష్ట్ర అధ్యక్షునిగా, స్టేట్ కౌన్సిలర్‌గా మేదర వెంకట ముత్యం ఎంపికయ్యారు. హైదరాబాదులోని పిఆర్ టియు భవన్‌లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కనక చంద్రం అధ్యక్షతన జరిగిన స్టేట్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగులో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా, స్టేట్ కౌన్సిలర్‌గా ముత్యమును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తన పేరును రాష్ట్ర కమిటీకి సూచించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు అల్లు విజయ్, జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీకి వెంకట ముత్యం కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవులను కట్టబెట్టినందుకు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కనకచంద్రంకు, స్టేట్ సెలక్షన్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి లెక్చరర్‌కు న్యాయం జరిగేటట్లు, సంఘ అభివృద్ధికి పాటుపడతానని వెంకట ముత్యం తెలిపారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంని కలిసిన డి.ఎస్.పి వెంకటేష్

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన సంవత్సరమును పురస్కరించుకొని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని పాల్వంచ డిఎస్పి ఎన్.వెంకటేష్, సిఐ వినయ్‌కుమార్‌లు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలియచేశారు.



# గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారంటీల అమలు ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రమైన బూర్గంపాడు మండల పరిధిలోని ముసలిమడుగు, టేకులచెరువు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు జరిగాయి. బూర్గంపహాడ్ గ్రామసభలో 1615 దరఖాస్తులు, ముసలిమడుగులో 640, టేకులచెరువులో 452 మొత్తం 2707 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి వారికి రశీదులు అందించారు. ఈ గ్రామసభల్లో తహశీల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీవో సునీల్ శర్మ, మండల వ్యవసాయాధికారి శంకర్, ట్రాన్స్కో ఏఈ ఉపేందర్, సర్పంచ్లు సిరిపురం స్వప్న, కుర్సం వెంకటరమణ, భూక్యా సుజాత, యుడిసి రఘు, సూపరింటెండెంట్ రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ధన్యజీవి కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మి

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

**– 7వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ**




భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – ఉన్నతమైన ఆశయం కోసం ఎర్రజెండా నీడలో పనిచేస్తూ తన తుదిశ్వాస వరకు సిపిఎంలో పనిచేసిన అమరజీవి కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మి ధన్యజీవి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం సీనియర్ శాఖసభ్యులు అమరజీవి మహాలక్ష్మి 7వ వర్ధంతి సభ నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాలక్ష్మి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,సీనియర్ నాయకులు బిబిజి తిలక్‌లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ మహాలక్ష్మి తాను మార్క్సిస్టు పార్టీ సభ్యురాలుగా పనిచేస్తూ తన కుటుంబాన్ని కూడా ఆ మార్గంలో నడిపించేందుకు కృషి చేశారని అందులో భాగంగానే ఆమె కుమారుడు గడ్డం స్వామి పార్టీ పట్టణ కార్యదర్శిగా, హెూల్ టైమర్‌గా పార్టీలో పని చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిత్యం పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కృషి చేయడమే ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాసరావు, చుక్క మాధవరావు, ఎన్.నాగరాజు, కార్యదర్శులు డి.రామకృష్ణ, అన్నం లక్ష్మీనారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

**– ప్రజాపాలనలో మునిసిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి**






కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజా సంక్షేమమే ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. మంగళవారం ప్రజాపాలనలో భాగంగా స్థానిక 6 వ వార్డులో జరిగిన వార్డు సభను చైర్‌పర్సన్ సీతాలక్ష్మి సందర్శించి దరఖాస్తుదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న అధికారులు వివరించి ఎటువంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఆదేశించారు. 6 వ వార్డులో ఇప్పటివరకు దాదాపుగా 600 దరఖాస్తులు పంపిణీ చేయడం జరిగిందని, అందులో 581 మంది దరఖాస్తులు చేసుకున్నారని, ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన విచారణ జరిపి సరియైన లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ 18, 26 వార్డులలో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన వారితో కలిసి పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమార్ధం పని చేయుటకు సిద్ధంగా ఉన్నామని, కొత్తగూడెం మునిసిపాలిటీ ప్రజల మరియు కొత్తగూడెం పట్టణ అభివృద్ధియే ద్వేయంగా గతంలో లాగానే కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమం సజావుగా సాగడానికి సహకరించిన మునిసిపల్ కమిషనర్ రఘుకి, టీమ్ లీడర్ పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాస్‌కి, మునిసిపల్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు, మీడియా మిత్రులకు, పోలీసు శాఖ వారికి, వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలలో న్యాయశాఖ ఉద్యోగులతో జిల్లా జడ్జి



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన సంవత్సరముల వేడుకలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయశాఖ ఉద్యోగులతో కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, జనరల్ సెక్రెటరీ దీకొండ రవికుమార్, కోశాధికారి లగడపాటి సురేష్, గౌరవాధ్యక్షుడు వాస రమేష్, అసోసియేట్ అధ్యక్షుడు నిమ్మల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు వన్ ఈ మీనాకుమారి, ఉపాధ్యక్షులు టు జి.ప్రమీల, ఉపాధ్యక్షులు త్రీ కృష్ణకుమారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ,జాయింట్ సెక్రెటరీ టు డి.మారేష్, జాయింట్ సెక్రెటరీ త్రీ ఎం.విశ్వనాథం, లేడీ రేపర్సెంటేటివ్ యాద రమణ, స్పోర్ట్స్ రిప్రజెంటేటివ్ డి.సిద్ధార్థశంకర్, న్యాయశాఖ సిబ్బంది జి.మహేష్, మజాహార్, హేమ, కుమార్, ఈ– కోర్ట్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఎండి బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – నూతనంగా సింగరేణి సి అండ్ ఎండిగా బాధ్యతలు చేపడుతున్న ఎన్ బలరాం (ఐఆర్ఎస్) కి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కే.వీరభద్రయ్య, వైవి.రావు, ముష్కే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసరి రాంబాబు మెమోరియల్ ట్రస్ట్ క్రీడల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – కేసరి రాంబాబు మెమోరియల్ ట్రస్ట్ క్రీడల కరపత్రాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం ఆయన నివాసంలో విడుదల చేశారు. కేసరి రాంబాబు 12వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వహాకులు తెలిపారు. ఈ నెల 10 నుండి జరిగే నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనాలని ట్రస్ట్ బాధ్యులు తెలిపారు.

## ఎలక్షన్ కోడ్ తో నిలుపుదల చేసిన ప్రమోషన్లు ఇవ్వాలి

**– దిగిపోయిన కార్మికులకు ప్రాఫిట్ బోనస్, దీపావళి బోనస్ చెల్లించాలి**

**– సీఐటీయూ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో వివిధపనులలో యాక్టింగ్ చేస్తున్న వారికి ప్రమోషన్లు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ – సీఐటీయూ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో వివిధ పనులలోయాక్టింగ్ ఆధారంగా కార్మికులకు ప్రమోషన్ కల్పిస్తారని అసెంబ్లీ ఎన్నికలకోడ్ కారణంగా ఆ తర్వాత సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కోడ్ కారణంగా ఇవ్వాల్సిన ప్రమోషన్లు యాజమాన్యం నిలుపుదల చేసిందని వెంటనే కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. అండర్ గ్రౌండ్‌లో ఏడేళ్ళు, సర్ఫేస్‌లో ఎనిమిదేళ్ళకు వచ్చే ఎస్ఎల్‌యు / ఎస్ఎల్‌పి ప్రమోషన్ కూడా ఇవ్వక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. దిగిపోయిన కార్మికులకు రావాల్సిన 32% స్పెషల్ ఇన్సెంటివ్, దీపావళి (పిఎల్ఆర్) బోనస్ ఎన్నికల కోడ్ షాక్ చూపి యాజమాన్యం చెల్లించలేదని, తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు.



# రక్తంతో బొమ్మ గీసి మంత్రి పొంగులేటికి బహుకరించిన వీరాభిమాని మహేష్...

**ఖమ్మం(రూరల్), సూర్యప్రతినిధి జనవరి 2**

ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్పకు చెందిన యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని ఏనుగు మహేష్ తన రక్తంతో రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి బహుకరించారు.ఇటీవలే మహేష్ తన రక్తంతో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి బొమ్మను





గీసి బహుకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మహేష్ ను అభినందించారు.

**మంత్రి పొంగులేటికి వినతి....**

రూరల్ మండలంలోని సాయికృష్ణ నగర్,వికలాంగుల కాలనీ,రాజీవ్ గృహకల్ప లోని రోడ్లు,డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని ఏనుగు మహేష్... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా కరుణగిరి బైపాస్ రోడ్డులో తరచు జరిగే ప్రమాదాలను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటికి,మహేష్ విజ్ఞప్తి చేశారు.ఇందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# పేదలకు ఎంపీ నామ ఆర్థిక చేయూత

ఖమ్మం, జనవరి 02 : బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత లభించింది. ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ వల్ల ఒక్కొక్కరికి రూ.1.50 చొప్పున ఇరువురికి రూ.3 లక్షల విలువైన రెండు ఎల్వోసీ చెక్కులు మంజూరయ్యాయి. ఖమ్మం కవిరాజ్ నగర్ కు చెందిన కోట మంగమ్మ కు రూ.1.50 వేలు, కారేపల్లి కి చెందిన కొనకండ్ల స్వాతికి మంజూరైన రూ.1.50 విలువైన ఎల్వోసీ చెక్కులను మంగళ వారం ఖమ్మం లోని ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు. మంగమ్మకు సంబంధించిన ఎల్వోసీ చెక్కును వారి కుమార్తె కావ్యశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్, దామ వీరయ్య, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, దిశ కమిటీ సభ్యురాలు చింతల చెర్వు లక్ష్మీ , నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం, సూర్యప్రతినిధి జనవరి 2**

ఖమ్మం జిల్లా ముదిరాజ్ సంఘం కార్యాలయంలో వ్యవస్థాపకులు కాసబోయిన అనంతరాములు ముదిరాజ్ , డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులంత ఐక్యంగా ఉండి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫలాలు పొందాలని ఆకాక్షించారు . అనంతరం నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ కొత్తగూడెం ఫిషరీ సొసైటీ ( మత్స్యశాఖ ) మహిళా అధ్యక్షురాలు మారబోయిన భవాని ముదిరాజ్ , కార్యదర్శి పిట్టల కల్పన ముదిరాజ్ , పర్వత సైదులు ముదిరాజ్ పాల్గొన్నారు.

# సీపియస్" రద్దు ఒక డిఏ"విడుదల

## రాష్ట్రవ్యవసాయశాఖామంత్రి తుమ్మలనాగేశ్వరరావు.

**ఖమ్మం వైరా సూర్య మేజర్ న్యూస్:**

అన్ని ఉపాధ్యాయ సంఘాల్లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం స్వాతంత్రం రాకముందు ఏర్పాటు చేయబడిందని, నిరంకుశ పాలన ఎదిరించి నిలబడిన సంఘం అని, ఉపాధ్యాయ హక్కులను కాపాడిన సంఘమని, సంఘం 77 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు అందరూ కేసీఆర్ నిరంతృత్వాన్ని ఎదిరించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి సహాయపడ్డారని ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలో ఒక డి ఏ ను విడుదల చేయబోతున్నామని, 317 జీవోను సమీక్షించబోతున్నామని సిపిఎస్( %జూూ%) నురద్దు చేయబోతున్నామని వారుపేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు టిఎస్) ఆధ్వర్యంలో



తయారుచేయబడిన క్యాలెండర్ మరియు డైరీలను ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల మాధవరావు జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వరప్రసాదరావు ప్యానల్ గ్రేట్ హెచ్ఎం చలపతిరావు అసోసియేట్ అధ్యక్షులు అరుణాకర్ గోపాలరావు కరామత్ అలీ జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు బోనాల సీతారామారావు, దొండా నరసింహారావు, బోసు బాబు, మక్బూల్, డి వెంకటేశ్వరరావు, బానోతు రాము, దాసరి అశోక్ కుమార్ పాల్గొన్నారు.